ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 09.09.2024 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. అణు ఇంధనం , పెట్రోలియంతో సహా వివిధ రంగాల్లో ఐదు ఒప్పందాలపై భారత్ , యూఏఈ ల మధ్య ఈరోజు సంతకాలు జరిగాయి.
2. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన న్యూఢిల్లీలో ఈరోజు 54వ జీఎస్టీ మండలి సమావేశం జరిగింది.
3. దేశంలో గతంలో మంకీ పాక్స్ గా పిలిచిన ఎంపాక్స్ అనుమానిత కేసులకు పరీక్షలు జరిపించాలని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలను కేంద్రం కోరింది.
4. రియాద్‌లో గల్ఫ్ సహకార మండలి దేశాలు , బ్రెజిల్‌కు చెందిన విదేశాంగ మంత్రులతో మన విదేశాంగ మంత్రి డా. ఎస్. జైశంకర్ వరుస సమావేశాలను నిర్వహించారు.

## NEW EVE UAE CROWN PRINCE VISIT

అణు ఇంధనం, పెట్రోలియంతో సహా వివిధ రంగాల్లో ఐదు ఒప్పందాలపై భారత్ , యూఏఈ ల మధ్య ఈరోజు సంతకాలు జరిగాయి. వీటిలో ఎమిరేట్స్ న్యూక్లియర్ ఎనర్జీ కంపెనీ , న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ మధ్య బరాకా అణు విద్యుత్ ప్లాంట్ కార్యకలాపాలు, నిర్వహణపై అవగాహన ఒప్పందం కూడా ఉన్నాయి . అబుదాబి నేషనల్ ఆయిల్ కంపెనీ, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ మధ్య దీర్ఘకాలిక ఎల్ఎన్‌జి సరఫరా కోసం ఒప్పందం కూడా కుదిరింది. న్యూఢిల్లీలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ , అబుదాబి యువరాజు షేక్ ఖలీద్ బిన్ మహ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్ మధ్య జరిగిన చర్చల అనంతరం ఈ అవగాహన ఒప్పందాలపై సంతకాలు జరిగాయి. ఇరువురు నేతలు బహుముఖ

భారత్-యుఎఇ సంబంధాలు , సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని నూతన, అభివృద్ధి చెందుతున్న రంగాల్లో విస్తరించే మార్గాలపై చర్చించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ మధ్యాహ్నం రాష్ట్రపతి భవన్‌లో అబుదాబి యువరాజును కలిశారు. భారత్, యుఎఇ ల మధ్య చారిత్రాత్మక, సన్నిహిత, స్నేహపూర్వక సంబంధాలు ఉండడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. మహాత్మా గాంధీకి నివాళులు అర్పించేందుకు యువరాజు రాజ్‌ఘాట్‌ను సందర్శించినట్లు ఆకాశవాణి ప్రతినిధి తెలియజేశారు.

**NSD**

**REV. GST COUNCIL – MEETING**

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన న్యూఢిల్లీలో ఈరోజు 54వ జీఎస్టీ మండలి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి , రాష్ట్రాల ఆర్థిక మంత్రులు పాల్గొన్నారు. ఈ ఏడాది జూన్‌లో జరిగిన చివరి జీఎస్టీ మండలి సమావేశంలో ఉక్కు, ఇనుము, అల్యూమినియం పాల క్యాన్లపై ఏకరీతిగా 12 శాతం జీఎస్టీని సిఫార్సు చేసింది. ప్లాట్‌ఫారమ్ టిక్కెట్ల అమ్మకం , రిటైరింగ్ రూమ్‌లు , వెయిటింగ్ రూమ్‌ల సౌకర్యం, బ్యాటరీతో నడిచే కార్ సేవలతో సహా సామాన్యులకు భారతీయ రైల్వేలు అందించే సేవలకు ఎటువంటి GST వర్తించదని కౌన్సిల్ సిఫార్సు చేసింది.

**NSD**

**REV. BJP- RAHUL**

కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ అమెరికా పర్యటన సందర్భంగా చేసిన వ్యాఖ్యలపై బీజేపీ విమర్శించింది. న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడు తూ బీజేపీ అధికార ప్రతినిధి షెహజాద్ పూనావాలా... ఎమర్జెన్సీ విధించి, రాజ్యాంగ పీఠికను మార్చిన కాంగ్రెస్సే ఇప్పుడు రాజ్యాంగం గురించి మాట్లాడుతోందన్నారు. జమ్మూ కాశ్మీర్‌లో ఆర్టికల్ 370ని తిరిగి తీసుకువస్తామని కాంగ్రెస్ మిత్రపక్షమైన నేషనల్ కాన్ఫరెన్స్ హామీ ఇచ్చిందని పూనావాలా విమర్శించారు. జమ్మూ కాశ్మీర్‌లో ఆర్టికల్ 370 ని సమర్థిస్తున్నారా లే క డాక్టర్ బిఆర్ అంబేద్కర్

రాజ్యాంగంతో ఉన్నారా   అనే విషయంపై  రాహుల్ గాంధీ తన వైఖరిని స్పష్టం చేయాలని పూనావాలా డిమాండ్ చేశారు.

బీజేపీ  -  రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేస్తోందని    రాహుల్  గాంధీ తన వ్యాఖ్యల్లో ఆరోపించారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్‌పై కూడా విమర్శలు గుప్పించారు. భారత రాజకీయాల్లో ప్రేమ , గౌరవం, వినయం లేకుండా పోయాయని కాంగ్రెస్ నేత అన్నారు.

**NSD**

## AAP- HARYANA LIST

హర్యానాలో జరగనున్న శాసనసభ ఎన్నికల్లో పోటీ చేసే 20 మంది అభ్యర్థులతో కూడిన తొలి జాబితాను ఆమ్ ఆద్మీ పార్టీ ఈరోజు విడుదల చేసింది. రోహ్‌తక్ స్థానం నుంచి బిజేందర్ హుడాను బరిలోకి దించగా, ఇందు శర్మ - భివానీ స్థానం నుంచి పోటీ చేస్తారు. ఉచానా కలాన్ నుంచి - పవన్ ఫౌజీని పార్టీ అభ్యర్థిగా ప్రకటించారు. ఘరౌండా స్థానం నుంచి జైపాల్ శర్మ పోటీ చేస్తారు.

**NSD**

**MPOX ADVISORY:**

దేశంలో  గతంలో  మంకీ పాక్స్ గా పిలిచిన ఎంపాక్స్   అన్ని అనుమానిత కేసుల కు పరీక్షలు జరిపించాలని రాష్ట్రాలు , కేంద్ర పాలిత ప్రాంతాలను కేంద్రం కోరింది.        Mpoxకి సంబంధించి ప్రపంచ ఆరోగ్య సంస్థ  పబ్లిక్ హెల్త్ ఎమర్జెన్సీని అంతర్జాతీయ ఆందోళన  గా ప్రకటించిన దృష్ట్యా కేంద్ర ఆరోగ్య కార్యదర్శి అపూర్వ చంద్ర రాష్ట్రాలకు    సూచనను జారీ చేశారు.  Mpox గురించి ప్రజలలో అవగాహన కల్పించాలని    , అనవసరమైన భయాందోళనలను నివారించడానికి సకాలంలో కేసులు నమోదు చేసి నివారణ చర్యలను అనుసరించాలని చెప్పారు. అనుమానిత కేసులు, ధృవీకరించబడిన కేసుల సంరక్షణ   కోసం  అవసరమైన లాజిస్టిక్స్ ,  శిక్షణ పొందిన మానవ వనరుల లభ్యత కోసం ఆసుపత్రులలో ఐసోలేషన్ సౌకర్యాలను   ఏర్పాటు చేయాలని కూడా రాష్ట్రాలను కోరింది. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ పరిస్థితిని నిశితంగా పర్యవేక్షిస్తూనే

ఉంటుందని, రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందజేస్తుందని అపూర్వ చంద్ర ఈ సందర్భంగా చెప్పారు.

**NSD**

## JAISHANKAR-GCC MEETING

రియాద్‌లో భారత్ - జిసిసి విదేశాంగ మంత్రుల ప్రారంభ సమావేశం సందర్భంగా గల్ఫ్ సహకార మండలి దేశాలు, బ్రెజిల్‌కు చెందిన విదేశాంగ మంత్రులతో మన విదేశాంగ మంత్రి డా. ఎస్. జైశంకర్ వరుస సమావేశాలను నిర్వహించారు. విస్తృత స్థాయిలో ద్వైపాక్షిక, ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలను చర్చించారు. సౌదీ విదేశాంగ మంత్రి ఫైసల్ బిన్ ఫర్హాన్‌తో జరిగిన సమావేశంలో డాక్టర్ జైశంకర్ ద్వైపాక్షిక సంబంధాల పురోగతిని సమీక్షించారు . ప్రపంచ , ప్రాంతీయ విషయాలపై అభిప్రాయాలను పంచుకున్నారు. సమీప భవిష్యత్తులో భారత్ సందర్శించాల్సిందిగా సౌదీ విదేశాంగ మంత్రిని జై శంకర్ ఆహ్వానించారు. కువైట్ విదేశాంగ మంత్రి అబ్దుల్లా అలీ అల్-యాహ్యాతో – జై శంకర్ చర్చలు జరిపారు. తమ ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలను మరింత ముందుకు తీసుకెళ్లే మార్గాలను అన్వేషించారు. బహ్రెయిన్ విదేశాంగ మంత్రి డాక్టర్ అబ్దుల్లతీఫ్ బిన్ రషీద్ అల్ జయానీతో జరిగిన చర్చల్లో ఇరుపక్షాలు తమ ద్వైపాక్షిక సంబంధాలను విశ్లేషించాయి. ఒమన్ విదేశాంగ మంత్రి బదర్ అల్బుసైదీ తో జరిగిన సమావేశం లో భారత్ , ఒమన్ ల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడంపై దృష్టి సారించారు.

**NSD**

## BJP- MAMATA

కోల్ కతాలోని ఆర్‌జి కర్ వైద్య కళాశాలలో మహిళా డాక్టర్ పై హత్యాచారం కేసులో నిష్పాక్షిక దర్యాప్తు జరిగేందుకు పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ రాజీనామా చేయాలని బిజెపి డిమాండ్ చేసింది. న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడు తూ బీజేపీ అధికార ప్రతినిధి గౌరవ్ భాటియా ... మహిళలకు భద్రత కల్పించడంలో విఫలమైన కోల్‌కతా పోలీస్

కమిషనర్‌ను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. పశ్చిమ బెంగాల్‌లో బాధితురాలి కుటుంబానికి న్యాయం చేయాలని , మహిళల భద్రతను బీజేపీ కోరుకుంటోందని భాటియా అన్నారు.

**NSD**

**HEALTH DYNAMICS:**

కేంద్ర ఆరోగ్య కార్యదర్శి అపూర్వ చంద్ర ఈరోజు న్యూఢిల్లీలో భారత వార్షిక హెల్త్ డైనమిక్స్ 2022-23 పుస్తకాన్ని విడుదల చేశారు. ఈ ప్రచురణ ప్రతి సంవత్సరం మార్చి 31 నాటికి ఆరోగ్య మౌలిక సదుపాయాలు, మానవ వనరులపై వివరణాత్మక సమాచారాన్ని అందిస్తుంది. ఈ సందర్భంగా అపూర్వ చంద్ర మాట్లాడుతూ... వార్షిక ప్రచురణ జాతీయ ఆరోగ్య మిషన్‌లో మానవశక్తి, మౌలిక సదుపాయాలపై చాలా అవసరమైన సమాచారాన్ని అందించే విలువైన పుస్తకమని అన్నారు.

**NSD**

**KALOJI:**

స్వాతంత్ర్య సమరయోధుడు , కవి, పద్మవిభూషణ్ 'కాళోజి నారాయణరావు ' జయంతి సందర్భంగా ఈరోజు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు, అధికారులు, ప్రజా ప్రతినిధులు ఆయనకు ఘనంగా నివాళులర్పించారు.

**PN**

**JHARKHAND-SHIVRAJ**

ఈనెల 15న ప్రధానమంత్రి నరేంద్రమోదీ జార్ఖండ్ పర్యటన సందర్భంగా ప్రధానమంత్రి ఆవాస్ యోజన మొదటి విడతను – మోదీ - లబ్ధిదారుల ఖాతాలకు బదిలీ చేస్తారని బీజేపీ జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల ఇన్‌చార్జి , కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు. జంషెడ్‌పూర్‌లో ప్రధానమంత్రి పర్యటన సందర్భంగా, వందేభారత్ రైళ్లను జెండా ఊపి ప్రారంభించడంతో పాటు , మోదీ బహిరంగ సభలో కూడా ప్రసంగిస్తారని కేంద్ర మంత్రి తెలిపారు.

**NSD**

**GAURAV EP-I 09-09-2024**

**NEW EVE UAE CROWN PRINCE VISIT (with Voice Cast)**

India and the UAE today signed five agreements in various areas, including nuclear energy and petroleum. These include an MoU on the Barakah Nuclear Power Plant Operations and Maintenance between Emirates Nuclear Energy Company and Nuclear Power Corporation of India Limited. An agreement for a long-term LNG supply between Abu Dhabi National Oil Company and Indian Oil Corporation Limited was also signed. The MoUs were inked following talks between Prime Minister Narendra Modi and the Crown Prince of Abu Dhabi, Sheikh Khaled bin Mohamed bin Zayed Al Nahyan, in New Delhi. The two leaders discussed the multifaceted India-UAE relationship and avenues to broaden the comprehensive strategic partnership into new and emerging areas. President Droupadi Murmu met the Crown Prince of Abu Dhabi at Rashtrapati Bhavan this afternoon. She expressed deep appreciation for the historically close and friendly relations between India and the UAE, underpinned by strong people-to-people ties. Our correspondent reports that the Crown Prince also visited Rajghat to pay tribute to Mahatma Gandhi.

**<><> Suparna/1800 hrs**

**GAURAV EP-I 09.09.2024**

**REV. GST COUNCIL - MEETING**

The 54th GST Council meeting was held in New Delhi today. Union Finance Minister Nirmala Sitharaman chaired the meeting in which Minister of State for Finance Pankaj Chaudhary and Finance Ministers of States were also present. The last GST Council meeting was held in June this year in which the council had recommended a uniform rate of 12 percent GST on all steel, iron, and aluminum milk cans. The council had also recommended that services provided by the Indian Railways to the common man, including the sale of platform tickets, facility of retiring rooms and waiting rooms, and battery-operated car services, will not attract any GST.

**<><> Bhupendra/1814 HRS**

**ANKIT DP-I 09.09.2024**

**REV. BJP- RAHUL**

The BJP has criticised Congress leader Rahul Gandhi for his remarks made during his visit to the US. Talking to media in New Delhi, BJP

spokesperson Shehzad Poonawalla said that it is Congress which had imposed an emergency and changed the preamble of the constitution, is now talking about the Constitution. Mr poonawalla said that the National Conference which is the ally of Congress, has promised to bring back Article 370 in Jammu and Kashmir. He questioned Mr Rahul Gandhi to clear his stand whether he is with Article 370 or Dr B R Ambedkar's Constitution in Jammu and Kashmir. In his remarks, Mr. Gandhi accused BJP of undermining the constitution. He also criticised the Rashtriya Swayamsevak Sangh. The Congress leader said love, respect and humility are missing in Indian politics.

<><> Anand/1354

**GAURAV EP-I 09-09-2024**

**AAP- HARYANA LIST**

Aam Aadmi Party today released its first list of 20 candidates for the Haryana assembly elections. The party has fielded Bijender Hooda from the Rohtak seat, while Indu Sharma will contest the election from the Bhiwani seat. Pawan Fauji has been declared the party candidate from the Uchana Kalan seat and Jaipal Sharma from the Gharaunda seat.

**<><>RAHISUDDIEN/1603 HRS**

**ANKIT DP-I 09/09/2024**

**CENTRE- MPOX ADVISORY**

The Centre has asked the States and the Union territories for the screening and testing of all suspect cases of Mpox previously known as Monkey pox in the country. Union Health Secretary Apurva Chandra issued an advisory to the States in view of the WHO's declaration of Public Health Emergency of International Concern related to Mpox.

In its advisory, the Ministry has stressed to create awareness about Mpox and timely reporting and adopting preventive measures to prevent undue panic among the masses. The Ministry also advised for the review of public health preparedness particularly at health facility level at the State and Districts by the senior officials. States have also been asked for identification of isolation facilities in hospitals for taking care of both suspect and confirmed cases and availability of required logistics and trained human resources. The healthcare workers especially those working in skin, sexually transmitted disease clinics and National Aids Control Organization clinics to follow the health protocols. Mr. Chandra said that

the Union Health Ministry will continue to monitor the situation closely and will extend all support to the States and UTs.

**<><> Bhupendra/ Anand 1340**

**GAURAV::CR EP-II 09.09.2024**

**JAISHANKAR-GCC MEETING**

External Affairs Minister Dr. S. Jaishankar held a series of bilateral meetings with foreign ministers from Gulf Cooperation Council (GCC) countries and Brazil on the sidelines of the inaugural India-GCC Foreign Ministers' meeting in Riyadh. These discussions covered a wide range of bilateral, regional, and global issues.

During his meeting with Saudi Foreign Minister Faisal bin Farhan, Dr. Jaishankar reviewed the progress in bilateral relations and shared perspectives on both global and regional matters. He also expressed his eagerness to welcome his Saudi counterpart to India in the near future.Dr. Jaishankar's discussion with Kuwaiti Foreign Minister Abdullah Ali Al-Yahya built upon their recent productive meeting in Kuwait. They explored ways to further advance bilateral ties, with a focus on convening an early meeting of their Joint Commission. In talks with Bahraini Foreign Minister Dr. Abdullatif bin Rashid Al Zayani, both sides positively evaluated their bilateral relationship. They acknowledged the significant contributions of the Indian community in Bahrain and agreed to hold an early meeting of their Joint Commission. A warm meeting with Omani Foreign Minister Badr Albusaidi centered on further strengthening the strategic partnership between India and Oman.

**VINOD KUMAR/DUBAI/MAIL/1600**

**GAURA EP-I 09.09.2024**

**BJP- MAMATA**

The BJP has demanded the resignation of West Bengal Chief Minister Mamata Banerjee to ensure an impartial investigation in connection with the rape and murder of a trainee doctor at R.G. Kar Medical College and Hospital in the State. Addressing the media in New Delhi, BJP spokesperson Gaurav Bhatia also demanded the sacking of the Kolkata Police Commissioner for failing to provide security to women. Mr. Bhatia said that the BJP wants justice for the victim's family and the safety of women in West Bengal.

**<><> Anand 1615 HRS**

**ANKIT DP-I 09.09.2024**

**HEALTH DYNAMICS PUBLICATION**

Union Health Secretary Apurva Chandra today released the annual publication Health Dynamics of India (Infrastructure and Human Resources) 2022-23 in New Delhi. The publication offers comprehensive data on health infrastructure and human resources as of March 31st of each year. This data is important for stakeholders in the health sector, as it supports effective planning, monitoring, and management of health infrastructure across the country. On the Occasion, Mr Chandra said that this is the authentic and reliable data related to manpower and infrastructure in healthcare. He added that it is the analysis across the states and very useful for the national health mission.

**<><>ABHISHEK/ANAND/1245**

**GAURAV::CR EP-I 09.09.2024**

**JHARKHAND-SHIVRAJ**

BJP's Jharkhand Assembly Election In-Charge and Union Minister Shivraj Singh Chouhan said that the Prime Minister Narendra Modi will transfer the first installment of the PM Awaas Yojana to the accounts of the beneficiaries during his visit to the state on September 15. After reviewing preparations for the Prime Minister's visit to Jamshedpur, the Union Minister said that, besides flagging off Vande Bharat trains, Mr. Modi is also scheduled to address a public meeting.

**K K LAL/ JHARKHAND/ MAIL/1721 HRS**